# పేద బిడ్డనైన నాకు ప్రజలే బలం

- వ్యాపారి గడ్డం వినోద్‌కు నోట్ల కట్టలే బలం
- బెల్లంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దుర్గం చిన్నయ్య



కాసిపేట : మహిళలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య



తాండూర్ : అచ్చలాపూర్‌లో ప్రచారం చేస్తున్న దుర్గం చిన్నయ్య

కాసిపేట, నవంబర్ 26 : బెల్లంపల్లిలో బీఆర్ఎస్‌కు, నాకు ప్రజలే బలమని, కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వినోద్ లాంటి వ్యాపారికి నోట్ల కట్టలే బలమని, అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేసి బీఆర్ఎస్‌నే గెలిపించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దుర్గం చిన్నయ్య ప్రజలను కోరారు. ఆదివారం కాసిపేట మండలంలోని లంబాడీతండా, సోమగూడెం(కే), బుగ్గగూడెం, వరిపేట, ధర్మారావుపేట, పెద్దనపల్లి, నాయకపుగూడ, లంబాడతండా(డీ), పల్లంగూడ, కోమటిచేను, కొండాపూర్, కోనూర్, ధర్మారావుపేట తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏమీ చేయకుండా తెలంగాణలో ఇస్తామని చెప్తే ఎవరు నమ్ముతారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు గడ్డం వినోద్ చెన్నూర్‌లో ఐదు సార్లు పోటీ చేస్తే ఒక్కసారి గెలిచాడని, తర్వాత తుక్కు తుక్కు ఓడించారన్నారు. ఎన్నో కంపెనీలు ఉన్న వివేక్, వినోద్ కుటుంబం వేరే రాష్ట్రంలో కంపెనీలు పెట్టి తెలంగాణాలో ఎందుకు పెట్టి ఉపాధి కల్పించడం లేదన్నారు. కరోనా సమయంలో నేను, బీఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో సేవలు అందించామని, కాని వారు ఇటు వైపు రాలేదన్నారు. డబ్బున్న వ్యాపారులు, డబ్బులకు అమ్ముడుపోయిన నాయకులు ఒక వైపని, పేద ప్రజలు ఒక వైపని, ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవలన్నారు. మీలో ఒక్కడినైన నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి, దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, ఎంపీపీ రొడ్డ లక్ష్మి, వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రంరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, సహకార చైర్మన్ నీలా రాంచందర్, ఎంపీటీసీలు కొండబత్తుల రాంచందర్, అక్కెపల్లి లక్ష్మి, బీఆర్ఎస్ కార్యదర్శి మోటూరి వేణు, సర్పంచ్‌లు దుస్స విజయ చందు, అజ్మీరా తిరుపతి, ముత్యాల స్వప్న, చింతల భీమయ్య, బానోత్ రాజేశ్, రాంటెంకి వాస్‌దేవ్, బందెల ప్రేమ్‌కుమార్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

**అండగా ఉన్నా.. అభివృద్ధి చేశా**

తాండూర్, నవంబర్ 26 : 2014 నుంచి నేటి వరకు బెల్లంపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలందరికి అందుబాటులో ఉండి అండగా నిలిచానని.. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశానని.. మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ బెల్లంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య అన్నారు. ఆదివారం మండ లంలోని అచ్చలాపూర్, రేచిని, తాండూర్ గ్రామంలో, బోయవాడ, బారెవాడ, రచ్చబండ అశోక్‌నగర్, కొత్తగుడిసెలు, సుబద్ర కాలనీ, రాజీవ్‌నగర్, కాసిపేట గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాండూర్ మండలంలో ప్రచారానికి వచ్చిన దుర్గం చిన్నయ్యకు తాండూర్ మండల కేంద్రంలో బోయవాడలో ప్రజలు ఘనస్వాగతం పలికారు. ట్రాన్స్‌జెండర్ మహిళలు బోనాల కార్యక్రమం నిర్వహించి దుర్గం చిన్నయ్యకు దిష్టి తీసారు. తాండూర్ మండలంలోతొమ్మిదిన్నరేండ్లలో నియోజకవర్గంలో విద్య, వైద్యం, ప్రజారోగ్యం, రోడ్లు, తాగు, సాగునీటి వసతులతోపాటు విద్యుత్ ఓల్టేజీ సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. లక్షల కోట్లు ఉన్న వ్యక్తి ఒక వైపు ప్రజల మధ్య ప్రజలలో ఒకరిగా ఉన్న వ్యక్తిని నేనని తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపి బోర్లకుంట వెంకటేష్ నేత, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**సోమగూడెంలో బీఆర్ఎస్ భారీ ర్యాలీ...**

కాసిపేట, నవంబర్ 26 : సోమగూడెం భరత్ కాలనీ గ్రామ పంచాయతీలో సోమగూడెం సర్పంచ్ కొరికొప్పుల ప్రమీలా గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు ఉత్సాహంగా నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోమాస శ్రీనివాస్, సర్పంచ్ ప్రమీలాగౌడ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బైరగోరి సద్దయ్య, వొడ్నాల రాజన్న, రంగు రవితేజ, అచ్చె భాగ్యలక్ష్మి, జాడి ప్రమీలా, చంద్రగిరి సంపత్, బైని శంకర్ తదితరులున్నారు.

**సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ గెలవాలి..**

బెల్లంపల్లి, నవంబర్ 26:సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కొనసాగాలంటే సీఎం కేసీఆర్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి బెల్లంపల్లి ఎమ్మెల్యేగా దుర్గం చిన్నయ్యను మరోసారి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సతీమణి జయతార కోరారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఇతర పార్టీలకు చెందిన నాయకులకు ఆమె కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పట్టణంలోని 34 వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**బెల్లంపల్లి మండలంలో..**

బెల్లంపల్లిరూరల్, నవంబర్ 26: మండలంలోని గోండు గూడెం గ్రామంలో జడ్పీ వైస్‌చైర్మన్ టీ .సత్యనారాయణ, ఎంపీపీ జీ శ్రీనివాస్, బుగ్గ ఆలయం చైర్మన్ ఎం శ్రీదేవి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. బూదాకుర్దులో సర్పంచ్ కృష్ణమూర్తి, బుచ్చయ్యపల్లిలో సర్పంచ్ పీ మాధవి, ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రచారం చేశారు. పెర్కపల్లి గ్రామంలో సర్పంచ్ పద్మావతి, నాయకులు ఆర్.అశోక్‌గౌడ్, చంద్రవెల్లిలో సర్పంచ్ అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

**బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం**

వేమనపల్లి, నవంబర్ 26 : మండల కేంద్రంతో పాటు నీల్వాయి,గొర్లపల్లి, ముల్కలపేట గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోలి వేణుమాధవ్ రావు, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల లింగాగౌడ్, సహకార సంఘం చైర్మన్ కుబిడె వెంకటేశం, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పురాణం లక్ష్మీకాంత్, నాయకులు రుద్రబట్ల లక్ష్మీ నారాయణ, సర్పంచులు కుబిడె మధుకర్, మోర్ల పద్మ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రచార జోరు

తాండూర్, నవంబర్ 26 : మండలంలో బోయపల్లిలో బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, సర్పంచ్ భీమ సునీత రాజ్‌కుమార్, ఉప సర్పంచ్ రౌతు వెంకటేశం, సీనియర్ నాయకుడు మాసాడి నారాయణ, మిట్ట వేణుగోపాల్, రుకుం తిరుపతి, ఏల్పుల శంకర్, బాలాజీ, కాసిపేటలో ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తాండూర్‌లో జడ్పీటీసీ సాలిగామ బానయ్య, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తాళ్లపల్లి పురుషోత్తంగౌడ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ దత్తాత్రేయరావు, కో ఆప్షన్ సభ్యుడు రహ్మత్‌ఖాన్, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు కంపెల చిన్నయ్య, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండీ గౌస్, నాయకులు జావేద్, బీఆర్ఎస్ తాండూర్ టౌన్ అధ్యక్షుడు ముస్కె సాగర్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు గణపతి అంజి, ఉపాధ్యక్షుడు మంతేన శివకృష్ణ, మైనార్టీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అచ్చలాపూర్‌లో ఏఎంసీ డైరెక్టర్ గట్టు సంతోష్‌కుమార్, వైస్ ఎంపీపీ దాగాం నారాయణ, సర్పంచ్ దాగాం శంకరమ్మ, ఉప సర్పంచ్ అడ్వాల సత్యనారాయణ, నాయకులు దాగాం పాపయ్య, మాదారంలో సర్పంచ్ ధరావత్ సాగరిక మంగీలాల్, ఉప సర్పంచ్ ఆసియా బేగం, కోల జ్యోతి, బోడ సతీశ్, రామగోని మహీదర్‌గౌడ్, సుభాష్, గిరిజన గ్రామాల్లో నర్సాపూర్ ఉప సర్పంచ్ మడావి ప్రభాత్‌రావ్, వార్డు సభ్యుడు ఆత్రం కన్నయ్య, బాబురావ్, గిరిజన నాయకులు తలండి తిరుపతి, టేకం గంగు, తొడసం సోము బీఆర్ఎస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో ప్రచారం చేశారు.




బెల్లంపల్లి : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సతీమణి జయతార



తాండూర్‌లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న దుర్గం చిన్నయ్య



తాండూర్: బోయపల్లిలో ప్రచారం చేస్తున్న బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, బీఆర్ఎస్ శ్రేణులు



వేమనపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## సరిహద్దులో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా

-రామగుండం సీపీ రెమా రాజేశ్వరి



వేమనపల్లిలో ఫ్లాగ్‌మార్చ్ చేస్తున్న సీపీ, డీసీపీ, పోలీసులు

వేమనపల్లి, నవంబర్ 26 : ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి అన్నారు. ఆదివారం తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న వేమనపల్లి ప్రాణహిత నది వద్ద డ్రోన్ పెట్రోలింగ్ యూనిట్‌ను మంచిర్యాల డీసీపీ సుధీర్‌రాంనాథ్‌కేకన్, జైపూర్ ఏసీపీ మోహన్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 30న ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా యాంటీ ఎక్స్ట్రీమిస్ట్ ఆపరేషన్‌లో భాగంగా వేమనపల్లి ఫెర్రీ పాయింట్ వద్ద డ్రోన్ పెట్రోలింగ్ యూనిట్‌ను ప్రారంభించామన్నారు. ప్రాణహిత పరివాహక ప్రాంతంలో ప్రత్యేక నిఘాలో భాగంగా మావోయిస్టుల కదలికలు, వారు ఏదైనా సంఘటనలకు పాల్పడే సమాచారం ముందస్తుగా తెలుసుకోవడం కోసం సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి డ్రోన్ పెట్రోలింగ్ యూనిట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీఆర్‌పీఎఫ్, సీఐఎస్‌ఎఫ్,జార్ఖండ్ బలగాలు, పోలీసులు ఎన్నికల విధులు నిర్వహిస్తునాయన్నారు. చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి డబ్బు, మద్యం, ఇతర వస్తువులు సరఫరా కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనుమానస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అంతకుముందు వేమనపల్లి మండల కేంద్రంలో సీపీ పోలీసులతో కలిసి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు రూరల్ సీఐ విద్యాసాగర్, ఎన్ఐబీ ఇన్‌స్పెక్టర్ మంగీలాల్, నీల్వాయి , కోటపల్లి ఎస్ఐలు సుబ్బారావు, సురేశ్, పోలీసులు పాల్గొన్నారు.

## భీమనిలో ఫ్లాగ్‌మార్చ్

భీమిని, నవంబర్ 26 : భీమిని మండల కేంద్రంలో ఆదివారం బెల్లంపల్లి ఏసీపీ సదయ్య ఆధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్ బలగాలు, పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రజల్లో భయం పోగొట్టడానికి, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించడానికి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సీఐ శ్రీనివాసరావు, తాండూర్, మాదారం, కన్నెపల్లి ఎస్ఐలు రాజశేఖర్, అశోక్, నరేశ్, పోలీసులు, జార్ఖండ్ పోలీసు బలగాలు పాల్గొన్నారు.

**బెల్లంపల్లి మండలంలో..**

బెల్లంపల్లిరూరల్, నవంబర్ 26: మండలంలోని బట్వాన్‌పల్లి, పెర్కపల్లి గ్రామాల్లో సీఆర్‌పీఎఫ్ బలగాలు,పోలీసులతో కలిసి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లిరూరల్ సీఐ రాజ్‌కుమార్‌గౌడ్, తాళ్లగురిజాల ఎస్ఐ నరేశ్, బెల్లంపల్లిటూటౌన్ ఎస్ఐ రమేశ్, పోలీసులు పాల్గొన్నారు.

**కన్నెపల్లి మండలంలో..**

కన్నెపల్లి,నవంబర్ 26 : మండలంలోని వీరాపూర్‌లో బెల్లంపల్లి ఏసీపీ సదయ్య ఆధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్ బలగాలు, పోలీసులతో కలిసి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సీఐ శ్రీనివాసరావు, తాండూర్, మాదారం, భీమిని ఎస్ఐలు రాజశేఖర్, అశోక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

బెల్లంపల్లిరూరల్, నవంబర్ 26: బెల్లంపల్లి పట్టణంలోని కాంటా ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం వాహనాల తనిఖీ చేస్తుండగా బెల్లంపల్లి మండలంలోని చంద్రవెల్లి గ్రామానికి చెందిన గజెల్లి వినోద్ (30) అనే వ్యక్తి వద్ద రూ 19 వేల విలువ గల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు వన్‌టౌన్ సీఐ బన్సీలాల్ తెలిపారు. ఇంట్లో నడుపుతున్న బెల్ట్ షాప్‌కు తీసుకెళ్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. పంచనామ నిర్వహించి వినోద్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ బన్సీలాల్ తెలిపారు.

**మందమర్రి మండలంలో..**

మందమర్రి, నవంబర్ 26: అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని మందమర్రి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక దొరల బంగ్లా ఏరియాలో కోల్‌బెల్ట్ రహదారి పై పట్టణ అదనపు ఎస్సై హరిశేఖర్ సిబ్బందితో కలసి ఆదివారం వాహనాల తనిఖీ చేపట్టారు. రామకృష్ణాపూర్ మల్లిఖార్జున నగర్‌కు చెందిన సందీప్ కుమార్ అనే వ్యక్తి తన కారులో తరలిస్తున్న 1,36,630 రూపాయల విలువల గల క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని కారును సీజ్ చేసి కేసును నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై చంద్రకుమార్ తెలిపారు.